# పూర్ణత్వపు పొలిమేరలో...

(సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి వ్యక్తిత్వ విశ్లేషణ)


రచన–సంకలనం :

చేంబోలు శ్రీరామశాస్త్రి



ఎమెస్కో

# విషయసూచిక


| | |
|---|---|
| కృతజ్ఞతలు | 9 |
| సీతారాముడి గురించి శ్రీరాముడు – త్రివిక్రమ్ శ్రీనివాస్ | 11 |
| నాకు ఒక్కటే కనిపించింది – వల్లీశ్వర్ | 13 |
| నాంది | 16 |
| నేను | 18 |
| అపురూప సమ్మేళనం | 19 |
| స్వీయ పరిచయం | 24 |
| కలయిక కాని కలయిక | 27 |
| బాల్యం | 29 |
| తండ్రే తొలి గురువు | 33 |
| మా నాన్నగారు ! | 36 |
| వ్యక్తిత్వ నిర్మాణం | 51 |
| నిసర్గ బాంధవ్యం | 58 |
| అభిప్రాయ వ్యక్తీకరణలో నిర్మొహమాటం, నిర్భీతి | 64 |
| తాత్త్వికత, పరిశీలన, వ్యక్తీకరణ, ఆచరణ | 66 |
| ఎదురీత | 71 |
| మనిషి | 75 |
| పునరుజ్జీవనం | 80 |
| అనితర సాధ్యమైన సృజనాత్మకత | 85 |
| టెలిఫోను బుర్రకథ | 85 |
| విలక్షణ దృక్కోణం | 94 |
| ఆత్మ విమర్శన | 99 |
| సద్యో సాక్షాత్కారం | 102 |
| క్షీరసాగర మథనం | 104 |
| సనాతన ధర్మం | 109 |

యోగి పుత్రుడు కూడా యోగే! 114

మహాభినిష్క్రమణం 130

Contours of a Consummation - Jayanti Srinivasa Rao 154

పూర్ణత్వపు పొలిమేరలో... మూలం : Contours of a Consummation

by Jayanti Srinivasa Rao స్వేచ్ఛానువాదం : చేంబోలు శ్రీరామశాస్త్రి 161

మా వారు – చేంబోలు పద్మావతి 168

అమావాస్యను రానీయని సినీవాలి

– సత్యారావు మాస్టారు 162

విశిష్ట పాటసారి – చేంబోలు వెంకటరామశాస్త్రి 180

వాగ్గేయకారుడు – పారుపూడి శ్రీనివాస్ 189

మా పెద్దన్నయ్య – శ్రీమతి పారుపూడి అన్నపూర్ణ 192

The only one - Nanduri Venkata Sai Prasad 195

మా తాత – నండూరి వెంకట కుమార శివానంద్ 204

ఈ శతాబ్దపు సినీ గేయ దిగ్గజం శ్రీ సిరివెన్నెల–1955–2021

– నండూరి రామకృష్ణ 206

What song did he come to sing? - *J.S.S.Yagi* 210

సత్యదర్శనం – కీ॥శే॥చాగంటి శరత్‌బాబు 212

మా ఆత్మీయబంధువు–సిరివెన్నెల – శ్రీమతి పాకల సీతాకుమారి 215

My Reminiscences of Sitharama Sastry Garu - *Pakala Krishnaji* 223

ఆత్మర్షి – పాలడుగు శ్రీచరణ్ 226

నిబద్ధత, నిజాయితీ, విలక్షణ కలబోస్తే సిరివెన్నెల

– కిరణ్‌ప్రభ 228

సిరివెన్నెలలో(తో) నా ఆత్మీయ విహారాలు

– డా. వల్లూరి విజయ హనుమంతరావు 233

తెలుగు ఘనత – శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి 254

అన్నయ్యతో మనిషితనపు చెలిమి, ఆత్మీయానుబంధం – శతజన్మల సుకృతం!

– డా. కొండా వెంకట్, USA 256

# బాల్యం

మా నాన్నగారికి మేం అయిదుగురం సంతానం. మా అమ్మకు రెండు కాన్పుల మధ్య దూరం ఎప్పుడూ రెండు సంవత్సరాలలోపే. అన్నయ్య 1955, మే 20న పుట్టాడు. మా ఇంట్లో ఆఖరివాడు మా తమ్ముడు వెంకట్రామ శాస్త్రి 1964, జూలై 26న పుట్టాడు. వీళ్ళిద్దరి మధ్యా పుట్టిన వాళ్ళు నలుగురు. మిగిలినవాళ్ళం ముగ్గురం. మా పెద్ద చెల్లి (1958), తర్వాత పుట్టిన పిల్లాడు (1960), (1962 వేసవిలో పోలియోకి గురై చనిపోయాడు). అప్పటికి మా చిన్న చెల్లి కడుపులో ఉంది. 1962 అక్టోబర్‌లో ఆమె పుట్టింది. ఆ రోజులలో కుటుంబ నియంత్రణ ఎక్కువగా ఉండేది కాదు. ఆపరేషన్లు అంటే రకరకాల భయాలు ఉండేవి. ఇంచుమించు ప్రతి కుటుంబంలో నలుగురైదుగురు సంతానం ఉండేవారు. ఇప్పటిలాగా ఒకళ్ళో, ఇద్దరో పిల్లలుండటం, ఆ పిల్లలే ప్రపంచం అన్నట్లు తల్లిదండ్రులు జీవించటం ఉండేది కాదు. కాన్వెంటు స్కూళ్ళు లేవు. ప్రతి వాళు ళ్ళ తమ పిల్లలను మునిసిపల్ స్కూలుకు పంపేవారు. డబ్బున్న వాళ్ళు, మధ్యతరగతి, దిగువ తరగతి అన్న వ్యత్యాసం లేదు. సాధారణంగా బ్రాహ్మణుల పిల్లలకు చదువు బాగా అబ్బటం తప్ప, పక్క విద్యార్థితో పోల్చటం, పోల్చుకోకపోవటం మాకు తెలియదు. మా నాన్నగారి విషయంలో జరిగినట్లే అన్నయ్య విషయంలో కూడ ఇతను చాలా ప్రతిభావంతుడు, అనేక ప్రత్యేక లక్షణాలుగల కుర్రాడు అనే గుర్తింపు ఇంట్లోను, స్కూల్లోను, బయట కూడ అంత ఎక్కువగా ఉండేది కాదు. ఇప్పుడున్న పరిస్థితులలోనైతే అన్నయ్యకుండే లక్షణాలకి చాలా ఎక్కువ గుర్తింపు వచ్చి 'వండర్ కిడ్' అనిపించుకుని ఉండేవాడు. అలాగే ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రతి క్లాసులోను అన్నయ్యే ఫస్ట్ వచ్చినా టీచర్లు మెచ్చుకోవటం మినహాయించి, సహవిద్యార్థుల్లోగాని, వీథిలోగాని ఆ విషయంలో ప్రత్యేక గుర్తింపు ఉండేది కాదు. ఇప్పుడున్న పరిస్థితులకు అప్పటి సమాజపు స్థితికి ఉన్న తేడా గురించి చెప్పడానికి ఈ విషయం ప్రస్తావించాను.

అన్నయ్యలో కూడ నేను చాల తెలివైనవాడిని, మిగతావారికంటే భిన్నమైన వాడిని అనే అవేర్‌నెస్ ఉండేది కాదు. ఇప్పుడు 60 ఏళ్ళు పైబడిన వయస్సులో ప్రపంచంతో పాటు తను కూడ తన ప్రత్యేకతను గుర్తించినా, అది భగవద్దత్తమైన అంశమని, అది ఒక బాధ్యతను తీసుకు వస్తుంది కాని, గర్వించదగినది కాదు అనే ఉదాత్తమైన సంస్కారం అన్నయ్యకు ఉండటం బంగారానికి తావి అబ్బినట్లయింది. ఈ విషయంలో ఒకే ఒక

మినహాయింపు ఉంది. అదే సత్యారావు మాస్టారు. ఆయన మాత్రం అంత చిన్న వయస్సులోనే అన్నయ్యలో ఉన్న ప్రత్యేకతను గుర్తించి, “ఇతడు పెద్దయ్యాక ఒక గొప్ప సెలిబ్రిటి అవుతాడు” అని ఘంటాపథంగా చెప్పేవారు. అన్నయ్య, నేను కూడ ఇది ఆయన అభిమానానికి పరాకాష్ఠగా పరిగణించేవాళ్ళం గాని, నిజంగా అవుతుందని నమ్మలేకపోయేవాళ్ళం. ఆయన నమ్మకం మాత్రం అచంచలమైంది.

మేం చిన్నతనం నుంచి RSSలో పెరిగాం. సంఘ్ కార్యక్రమాలలోగాని, జనసంఘ్, బిజెపి కార్యక్రమాల్లోగాని అన్నయ్య దేశభక్తి గీతాలు, తాను వ్రాసిన పాటలు పాడటం జరిగేది. ఒకసారి ఒక పెద్ద కార్యక్రమంలో అన్నయ్య రాసిన పాటను అతనే పాడాలని నిర్ణయించటం జరిగింది. వయస్సుతో సంబంధం లేకుండా, ప్రతిభకు తగిన గౌరవం ఇవ్వాలనేది సత్యారావు మాస్టారి ఆలోచన. కుర్రాళ్ళకు, కార్యకర్తలకు గౌరవం, మర్యాద ఏమిటి? వాళ్ళు వాళ్ళకిచ్చిన పని వచ్చి చెయ్యటమేగాని వాళ్ళకి ప్రత్యేక గుర్తింపు అవసరంలేదని ఆరెస్సెస్, బిజెపిలో ఇతర పెద్దల అభిప్రాయం. ఒక పెద్దాయన, అప్పుడు బిజెపిలో ఒక ప్రముఖ కార్యకర్తగా ఉండేవారు. పాట పాడటానికి అన్నయ్య రావటానికి కారు పంపాలని మాస్టారు ఆ పెద్దమనిషితో చెప్పారు. ‘ఏంటి సత్యారావ్! కుర్రాళ్ళకు కూడ కారు పంపాలా? అతనే వచ్చి పాడాలి గాని’ అన్నారాయన. మాస్టారికి బాగా కోపం వచ్చింది. ‘చూడు, అతను నీకు కుర్రాడిలా కనబడుతున్నాడీ రోజు. అతని ఇంటర్వ్యూ కూడ నీకు దొరకని ఒక రోజు వస్తుంది చూస్తూ ఉండు’ అని అన్నారు మాస్టారు. ఆయన మాట ఒక ఋషి వాక్యంలా నిజమైంది. ఆ మధ్య ఆ పెద్దమనిషి అన్నయ్యకోసం ఫోను చెయ్యటం, అన్నయ్యకు నిజంగానే పని ఒత్తిడి ఉండటం వలన ‘సారీ’ చెప్పటం జరిగింది.

ఇవి ఫలానా లక్షణాలు అని తెలియకపోయినా, పరిశీలన, తార్కికత అన్నయ్యలో స్పష్టంగా కనిపించేవి. తర్కబద్ధంకాని ఆలోచన, ప్రవర్తన సుతరాము నచ్చేవి కావు. అలాగే Open mindedness ఉండేది.

మేం అనుభవించినంత బాల్యం, బాధ్యతలు లేని ఆనందం, బేఫికర్‌గా గంటలు, రోజుల తరబడి ఆడుకోవటం, ఈ కాలం పిల్లలెవరికీ లభించక పోవటం చాల బాధను కలిగిస్తుంది. ఇప్పటిలాగ ఉదయం 8 గం॥ల నుంచి రాత్రి 8 గం॥ల వరకూ చదువు, హోంవర్క్, పరీక్షలు, మార్కులు, పోటీ, పోల్చుకోవడాలు ఏమీ ఉండేవి కావు. చదువు అంటే ఒక ఆటలాగే సాగిపోయేది. వీధిలో పిల్లలందరం కనీసం రెండు మూడు గంటలు కలిసి ఆడుకునేవాళ్ళం. అలాంటి ఆటల్లో ఎప్పుడైనా ఏ ఫ్రెండ్ అయినా చిన్నచిన్న దెబ్బలాటల్లో మాటలు మానేస్తే అన్నయ్య తట్టుకోలేక పోయేవాడు. ఏ కారణం లేకుండా